ప్రజాశక్తి

బుధవారం 27 నవంబర్ 2024 5 అనంతపురం





చలి.. చలి..!

◆ పడిపోయిన ఉష్ణోగ్రతలు

◆ రాత్రిళ్లు 17 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత

◆ సాయంత్రం నుంచే చలి ప్రారంభం

◆ వణికిపోతున్న జనం



వాతావరణం ఒక్కసారిగా మారింది. గత వారం రోజులుగా వాతావరణంలో ఒక్కసారిగా మార్పు వచ్చి చలి తీవ్రత పెరిగింది. సాయంత్రం ఆరు దాటగానే చలిపంజా విసురుతోంది. ఉదయం 8 గంటల వరకు మంచు దుప్పటి కప్పేస్తోంది. తుపాన్ ప్రభావంతో మంగళవారం నాడు ఉదయం నుంచి సాయంత్రం వరకు చలి తీవ్రత కొనసాగింది. మబ్బులు పట్టేయడంతో సూర్యకిరణాలు నేలతాకలేదు. దీంతో చలి పెరిగి జనం వణికిపోయారు. సాధారణంగా నవంబర్ మొదటి, రెండవ వారాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుతూ వస్తాయి. ఈ సారి మాత్రం అక్టోబర్ చివరి వారంలో 17 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గడిచిన రెండు రోజులుగా జనం 'చలి'గింతలకు గురవుతున్నారు. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చిన్నారులు, వృద్ధులు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు.

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

గడిచిన వారం రోజులుగా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా రాత్రి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. దీంతో చలిప్రభావం ఒక్కసారిగా పెరిగింది. ఉమ్మడి జిల్లా అంతటా ఇదే పరిస్థితి కన్పిస్తోంది. అనూహ్యంగా పడిపోయిన ఉష్ణోగ్రతలతో జనం ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు రోజులుగా రాత్రి ఉష్ణోగ్రతలు 17 డిగ్రీల కంటే తక్కువకు పడిపోయాయి. మంగళవారం నాడు గరిష్టం 29.9 కాగా కనిష్టం 16.5 డిగ్రీలు నమోదు అయ్యింది. రాత్రి నుంచి ఉదయం 7 గంటల వరకు శీతలగాలులు వీస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో పొగమంచు కప్పుకుంటోంది. ఈ నెల మొదటి, రెండు వారాల్లో వర్షాలు అన్ని మండలాల్లోనూ కురిశాయి. వర్షాల అలా తగ్గగానే చలి మొదలైంది. రాత్రి 7 గంటలు దాటిన తరువాత చలి తీవ్రత మరింత ఎక్కువగా ఉంటోంది. చలితీవ్రత పెరగడంతో జనం గజగజ వణకాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వర్షాలు సంవృద్ధిగా కురవడంతో చెరువులు, కుంటల్లోకి భారీగా నీరు చేరింది. ఇప్పటికీ కొన్ని వంకలు, వాగులు నీటితో ప్రవహిస్తున్నాయి. వీటి రీత్యా కూడా చలి తీవ్రత పెరిగిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

పడిపోతున్న ఉష్ణోగ్రతలు

గత వారం రోజులుగా ఉష్ణోగ్రతలు పడిపోతూ వస్తున్నాయి. మంగళవారం నాడు చలి తీవ్రత మరింత పెరిగింది. ఆకాశం మేఘావృతం అయ్యి ఉండడంతో మధ్యాహ్న సమయంలో కూడా చలి ప్రభావం కన్పించింది. గాలిలో తేమ శాతం పెరగడంతో రాత్రి నుంచి ఉదయం 8 గంటల వరకు మంచు తెరలు తగ్గడం లేదు. దీంతో ప్రజలు బయటకు రాలేక ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చలితీవ్రతతో ప్రజలు ఇళ్లకే పరిమితం అవుతున్నారు. చలి పెరుగుతున్న నేపథ్యంలో చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్య సమస్యలున్న వారు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

మరింత పెరిగే అవకాశం.. జాగ్రత్తలు పాటించాలి...

నవంబర్ నెల ప్రారంభం నుంచి చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక జబ్బులున్న వారు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. చలిగాలులు ఎక్కువగాఉండే సమయంలో ప్రయాణం చేయడం మంచి కాదంటున్నారు. ఒకవేళ ప్రయాణాలు చేసినా చెవులను పూర్తిగా కప్పుకునే ఏర్పాటు చేసుకోవాలని చెబుతున్నారు. చలిని తట్టుకునేలా స్వెట్టర్లు, చేతులకు గ్లౌజులు ధరిస్తే ఉత్తమం అని సూచిస్తున్నారు.

రైతు, కార్మిక వ్యతిరేక పాలనపై ఐక్య ఉద్యమాలు

రైతు, కార్మిక వ్యతిరేక విధనాలను నిరసిస్తూ దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా అనంతపురం జిల్లా కేంద్రంలో కార్మిక, రైతు, వ్యవసాయ, కూలీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నాను చేపట్టారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, ఏపి రైతుసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కార్మికులు, రైతులు, కూలీలు, మహిళలు పెద్దఎత్తున లలితకళా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన చేపట్టారు. కలెక్టరేట్ వద్ద బైటాయించి మహాధర్నా కొనసాగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధనాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో రైతు, కార్మికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

◆ కలెక్టరేట్ వద్ద మహాధర్నా విజయవంతం

◆ అదానీ అవినీతిపై మోడీ మౌనమేల..?

◆ రైతులు, కార్మికులకు నష్టం చేసేలా నిర్ణయాలు

◆ రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్ట్‌లను పూర్తి చేయాలి

◆ మహాధర్నాలో నాయకుల విమర్శనాగ్రహం



కలెక్టరేట్ వద్ద మహాధర్నాలో పాల్గొన్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

రైతు, కార్మికులను విస్మరించిన మోడీ

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు

పదేళ్ల బిజెపి పాలనలో రైతులు, కార్మికులను విస్మరిస్తూ, వారికి అన్యాయం చేసేలా నిర్ణయాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ పాలన కొనసాగుతోందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు విమర్శించారు. కలెక్టరేట్ వద్ద మహాధర్నా సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టేది రైతులు, సంపద సృష్టించేది కార్మికులన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రతరం చేసి వారిని ఇబ్బందుల పాలుజేస్తోందన్నారు. రైతాంగాన్ని సర్వనాశనం చేయడానికి మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చిందన్నారు. వీటిని వ్యతిరేకిస్తూ రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తే అప్పుడు ప్రధాని వెనక్కు తగ్గి మూడు వ్యవసాయ నల్ల చట్టాలను ఉపసంహరిస్తున్నట్లు ప్రకటన చేశారన్నారు. ఉద్యమ సమయంలో రైతులు లేవనెత్తిన డిమాండ్లనూ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్నా ప్రధాని వాటిపై నోరుమెదపకపోవడం రైతులకు ద్రోహం చేయడమే అన్నారు. బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్లకు 19.28 లక్షల కోట్ల రుణమాఫీ, పన్ను రాయితీ, ప్రోత్సాహకాల పేరుతో ప్రజల ధనాన్ని దోచిపెట్టిందని విమర్శించారు. అపులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నా రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయలేకపోవడం విచారకరం అన్నారు. స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తూ రైతులను మరింత సంక్షోభంలోకి నెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. కరువు జిల్లా అనంతపురం అభివృద్ధిపై పాలకుల నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉందన్నారు. జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించకుండా అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందన్నారు. పెట్టుబడిదారులకు మేలు చేస్తూ కార్మికులకు అన్యాయం చేసేలే లేబర్ కోడ్‌లను తెచ్చారన్నారు. వివిధ ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సుప్రీం కోర్టు చెప్పినా అమలుకు నోచుకోలేదన్నారు. ఆశ, అంగన్వాడీ, స్కీం కార్మికులు, మధ్యాహ్నం భోజన కార్మికులకు పని భద్రత లేదన్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయకుండా ప్రభుత్వాలు తాత్సారం చేస్తున్నాయని విమర్శించారు. విశాఖ ఉక్కును ప్రయివేటు పరం చేసేందుకు బిజెపి కుట్ర చేస్తోందన్నారు. రైతు, కార్మిక వ్యతిరేక విధనాలను నిరసిస్తూ ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్, గోపాల్, వెంకట్ నారాయణ, మన్నీల రామాంజనేయులు, ముర్తుజా, శ్రీనివాసులు, నాగభూషణం ఎటిఎం.నాగరాజు, శివప్రసాద్, జగన్మోహన్ రెడ్డి, రమాదేవి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, చంద్రశేఖర్ రెడ్డి, బాల రంగయ్య, కృష్ణమూర్తి, ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, మల్లికార్జున, చెన్నప్ప యాదవ్, ఎఐటియుసి నాయకులు రాజేష్ గౌడ్, రాజారెడ్డి, కష్టుడు చిరంజీవి, ఐఎఫ్‌టియు ఏసు రత్నం, సురేష్ బాబు, ఇండ్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



మహాధర్నాలో ప్రసంగిస్తున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు



కలెక్టర్ వాహనాన్ని అడ్డుకుంటున్న కార్మిక, రైతుసంఘాల నాయకులు

విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలి

డిఇఒకు ఎస్ఎఫ్ఐ నాయకుల వినితి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్



డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేపట్టిన ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలను అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్, జిల్లా అధ్యక్షులు సిద్ధు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం స్థానిక కార్యాలయంలో డిఇఒ సుధాకర్‌బాబుకు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నగరంలోని నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలు 2025-26 విద్యా సంవత్సరానికి ఇప్పటి నుంచే ఇంటర్ కోసం ముందస్తు అడ్మిషన్లు చేపట్టడం బాధాకరమన్నారు. పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో విద్యార్థులు పరీక్షలపై శ్రద్ధ చూపకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచిది కాదన్నారు. అంతేగాకుండా ముందస్తు అడ్మిషన్ల పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి రూ.5,500 నుంచి రూ.10,500 వరకూ వసూళ్లు చేస్తున్నారన్నారు. వెంటనే ముందుస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ రజిత, ఎస్ఎఫ్ఐ నాయకులు నాగభూషణ్, వీరాంజనేయులు, సాయి, చంద్రశేఖర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సాహస శిబిరంలో మెరిసిన మెడికోలు

ప్రజాశక్తి-అనంతపురం

జాతీయ సాహస శిబిరానికి వెళ్లి దిగ్విజయంగా యాత్ర పూర్తి చేసుకుని వచ్చిన అనంత వైద్య కళాశాల 2023వ బ్యాచ్‌కి చెందిన మెడికోలు మచ్చ సాయిసుష్మశ్రీ, జెన్నీ తానియా, హేమంత్‌చౌదరిను మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు మంగళవారం తన ఛాంబర్‌లో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం నుంచి కేవలం 10మంది విద్యార్థులు మాత్రమే ఎంపికకాగా అందులో ముగ్గురు తమ మెడికల్ కళాశాలకు చెందిన వారు కావడం గర్వకారణంగా ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ ద్వారా ఇలాంటి సాహస శిబిరాలలో పాల్గొంటే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం, మానసిక వికాసం, భిన్నత్వంలో ఏకత్వం వంటి లక్షణాలు అలవడుతాయన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ నవీన్‌కుమార్, డాక్టర్ తెలుగు మధు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశీనాయుడు తదితరులు ఉన్నారు.

పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యు.ఉమామహేశ్వరమ్మ

ప్రజాశక్తి-అనంతపురం

ఉష్ణోగ్రతలు పడిపోతున్న నేపథ్యంలో రైతులు పంటల్లో సస్యరక్షణ చర్యాలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. జిల్లాలో ప్రస్తుతం గరిష్ట ఉష్ణోగ్రత 29.9 - 31.1 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 16.5 - 17.2 డిగ్రీల సెల్సియస్ నమోదయ్యే సూచనలు ఉన్నాయన్నారు. అంతేగాకుండా వాయువ్యం దిశగా గాలులు గంటకు 2.0-3.0 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందన్నారు. గాలిలో తేమ ఉదయం 54-86 శాతం, మధ్యాహ్నం పూట 38-53 శాతం నమోదు అయ్యే అవకాశం ఉందన్నారు. ఈనేపథ్యంలో ప్రస్తుతం కంది పంట శాఖీయ దశ, పూత దశ నుంచి కాయ అభివృద్ధి దశలో ఉందన్నారు. ఈ వాతావరణ పరిస్థితులకు కందిలో మారుకా మచ్చలపురుగు, పచ్చ పురుగు, ఉధృతి అధికంగా ఉండటం గమణించామన్నారు. వీటి నివారణకు ఎమామెక్టిన్ బెంజోయోట్‌ఏం నోవాల్యురాన్ ఏ1.5 మి.లీ లేదా థాయోక్లోప్రిడ్ ం ఫ్లూబెండమైడ్ ఏ1.25 మి.లీ లేదా క్లోరాన్ ట్రానిలిప్రోల్‌ఏ0.3 మి.లీ లేదా ఎమామెక్టిన్ బెంజోయోట్‌ఏ0.4 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే వరి, మొక్కజొన్న పంటలు కోతదశలో ఉన్నందున కోతలను వాయిదా వేసుకోవాలని సూచించారు.

30న చంద్రబాబు రాక

పర్యటనను విజయవంతం చేయండి - ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు



నేమకల్లులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న విప్ కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం

ఈ నెల 30న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామానికి రానున్నారు. పింఛన్ల పంపిణీ, గ్రామసభల కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆయన పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అధికారులతో కలిసి మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. అనంతరం నేమకల్ వద్ద హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల్లోపే ముఖ్యమంత్రి పూర్తిగా వెనుకబడిన రాయదుర్గం నియోజకవర్గానికి రావడం ఇక్కడి ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. 2014-19 కాలంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కుప్పం కంటే రాయదుర్గం నియోజకవర్గానికి అత్యధిక నిధులు ఇచ్చి ఈ ప్రాంత అభివద్ధికి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ కనబరిచారన్నారు. ఈ ప్రాంత ప్రజల అభివద్ధి, అంకితభావానికి ఐదేళ్ల కాలంలో మంజూరు చేసిన పనులు కొన్ని పూర్తికాగా, కొన్ని అర్ధాంతరంగా ఆగాయన్నారు. ఆగిన కార్యక్రమాలను మళ్లీ ప్రారంభించడంతోపాటు కొత్తగా నియోజకవర్గానికి తీసుకురావాల్సిన అభివద్ధి కార్యక్రమాలు ఉన్నాయన్నారు. రాయదుర్గం నియోజకవర్గం సమగ్ర అభివద్ధి, సర్వతోముఖాభివద్ధి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగు, లక్ష ఎకరాల భూమికి సాగునీటి సౌకర్యం నెరవేర్చేందుకు సీఎం రాయదుర్గం నియోజకవర్గం పర్యటనను సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. కొత్త వరాలు కోరుకుని నియోజకవర్గాన్ని అభివద్ధి పథం వైపు తీసుకెళ్తానని ఎమ్మెల్యే శ్రీనివాసులు తెలిపారు.

రాజ్యాంగంతో అందరికీ సమాన హక్కులు

కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్



అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

రాజ్యాంగం దేశంలో అందరికీ సమాన హక్కులను ప్రసాదించిందని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ తెలియజేశారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్లో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని పీఠిక ఒక పవిత్ర గ్రంథం అన్నారు. దేశంలో ప్రజలందరూ స్వేచ్ఛ, ఆనందంగా ఉన్నామంటే అది రాజ్యంగం ద్వారనే అన్నారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ పాటించినప్పుడే ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఒక కులం, తెగ, వర్గం, ఒక ప్రాంతం అనికాకుండా అందరికీ వర్తించే విధంగా రాజ్యాంగం హక్కులను కల్పించిందన్నారు. అనంతరం అధికారులతో రాజ్యాంగ ప్రవేశికతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ ఏ.మలోల, డిపిఎం ఆనంద్, కలెక్టర్ కార్యాలయం ఎఒ అలెగ్జాండర్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, ఐఅండ్‌పిఆర్ డిఐపిఆర్ఒ పి.గురుస్వామి శెట్టి పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

దళిత, గిరిజన, ప్రజాసంఘాల డిమాండ్

ప్రజాశక్తి-పుట్లూరు



బాధితులతో మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండలంలోని ఎల్లుట్ల గ్రామానికి చెందిన దళిత కుటుంబాల్లో ఒక్కొక్కరికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని దళిత, గిరిజన, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇటీవల గార్లదిన్నె సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాధిత కుటుంబాలను దళిత, గిరిజన, ప్రజాసంఘాల నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో 8మంది దళితులు మృతిచెందడం బాధాకరమన్నారు. వారంతా పనికి వెళ్లి జీవనం గడిపేవారన్నారు. కావున ఆయా కుటుంబాల్లో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని కోరారు. అలాగే ఐదెకరాల భూమి, పాడి పరిశ్రమకు రుణసదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, బండారు కుళ్లాయప్ప, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బిసిఆర్.దాస్, నెరమెట్ల యల్లన్న, సాకే చిరంజీవి, జె.రామన్న, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి ఎస్‌కెయు అడ్వకేట్ తిరుపాల్, మీనుగ రామాంజినేయులు, రంగాపురం పుల్లప్ప, శ్యామలమ్మ, చామలూరు రాజగోపాల్, కొర్రపాడు రమణ, రాళ్లపల్లి చంద్రశేఖర్, ఎల్లుట్ల సత్యమయ్య, వెంకటాపురం చంద్ర, ఎంఎస్ఎఫ్ నాయకులు నాగేష్, మారుతీ, ఈశ్వరయ్య, బళ్లారి ఎర్రిస్వామి, బంగి ఓబుళపతి, దిమ్మగుడి రామాంజినేయులు, ముచ్చుకొట శివయ్య, మలరాయుడు, నాగరాజు, గంగరాజు, సిసి ఓబులేసు, సర్పంచి రామాంజినేయులు, గంగయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో 10వేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేస్తాం

ప్రజాశక్తి-అనంతపురం రూరల్

'మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే'లో దగ్గుపాటి



వికలాంగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో త్వరలో 10వేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మంగళవారం వినాయక నగర్, భాగ్యనగర్‌లో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సచివాలయ సిబ్బందితో కలిసి మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇళ్లు, డ్రెయినేజీ, రేషన్ బియ్యం సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం ఒక్క ఇల్లు నిర్మించిన పాపానపోలేదన్నారు. వైసిపి నాయకులు మాయమాటలు చెబుతూ కాలం గడిపారని విమర్శించారు. సిఎం చంద్రబాబు సహకారంతో త్వరలోనే అనంతపురంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఏర్పాటు చేయడంతోపాటు డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుర్రం నాగభూషణ, పావురాల శేఖర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కృష్ణకుమార్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, మాజీ కో ఆప్షన్ మెంబర్ మున్వర్, నాయకులు టైలర్ సీనా, సిరిశాల రాంబాబు, ఈడిగా నాగభూషణం, సుంకన్న, పవన్ కుమార్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వందశాతం వికలత్వ పింఛన్‌కు లేఖ

2వ డివిజన్‌లో దీనస్థితిలో ఉన్న వికలాంగులు కాయల అఖిల, వెనుగోపాల్, పుష్పలతను చూసి ఎమ్మెల్యే ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. బాధితులు కన్నీరు పెట్టుకోవడంతో ఓదార్చారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడగ్గా ప్రస్తుతం రూ.6వేలు పింఛన్ వస్తోందని, మరింత సాయం చేయాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ ముగ్గురికీ 100శాతం వికలత్వం కింద ఇచ్చే రూ.15వేల పింఛన్ ఇవ్వాలని డిఎంహెచ్ఒకు లేఖ రాశారు.

కరువుసాయానికి రైతుల జాబితా ప్రకటన

ప్రజాశక్తి-యాడికి

ప్రభుత్వం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించిన నేపథ్యంలో పంటలు నష్టపోయిన రైతుల జాబితాను ఆయా రైతుసేవాకేంద్రాల్లో ఉంచినట్లు ఎఒ మహబూబ్‌బాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాభావ పరిస్థితుల వల్ల దెబ్బతిన్న వర్షాధార పంటలు, రైతులు, వారి ఆధార్ బ్యాంకు అకౌంట్ వివరాలను పొందుపరిచి సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించినట్లు తెలిపారు. జాబితాపై అనుమానాలు ఉంటే ఈనెల 28వతేదీలోపు సలహాలు, సూచనలు అందజేయాలని కోరారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాఠశాల పీడీ

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో బికెఎస్ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

కొనకొండ్లలో జరిగిన స్కూల్‌గేమ్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ అండర్-17 బాలుర పోటీల్లో మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. రాష్ట్రస్థాయిలో జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించింది. జట్టులో బుక్కరాయసముద్రం పాఠశాలకు చెందిన కె.మునీంద్ర, ఎన్.చరణ్ తేజ, కె.అజయ్, ఎం.శశిప్రవీణ్‌కుమార్ అత్యంత ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పీడీలు గోపాల్‌రెడ్డి, లలితమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

పోరాటాలతోనే హక్కుల సాధన

ప్రజాశక్తి-కళ్యాణదుర్గంరూరల్

పోరాటాలు చేయడం ద్వారానే హక్కులను సాధించుకుంటామని సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శకుంతల, ఎపి రైతుసంఘం జిల్లా నాయకులు బిహెచ్.రాయుడు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్‌ప్రసాద్ అధ్యక్షతన పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకూ సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందు కార్మికులు పోరాడి సాధించుకున్న దాదాపు 29 కార్మిక చట్టాలు, నాలుగు లేబర్ కోడ్‌లుగా కేంద్రం ప్రభుత్వం మార్చిందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారం చేపట్టిన తర్వాత పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికులను బానిసలుగా చేసేందుకు పూనుకున్నారని ధ్వజమెత్తారు. చేసేదిలేక నేడు దేశవ్యాప్తంగా కార్మికుల ఆందోళనలు చేయాల్సి వచ్చిందన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు-2022ను రద్దు చేయాలని, రైతుల రుణాలు మాఫీ చేయాలని, 200రోజులకు ఉపాధి హామీ పథకం పని దినాలు పెంచాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చేయాలని, నిత్యావసర ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు రక్షణ పరికరాలు అందించాలని, శ్రీరామిరెడ్డి, సత్యసాయి కార్మికులకు ప్రతినెలా వేతనాలు ఇవ్వాలని కోరారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయ ఎఒ ఎన్.ఈశ్వరయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లికార్జున, రంగనాథ్, రఘు, రాము, రామచంద్ర, శివ, వన్నూర్, మేరీ, గోవిందమ్మ, రాధ, లావణ్య, రామంజమ్మ, విజయనిర్మల, తిప్పేరమ్మ, పాతక్క, రాధ, రామచంద్ర, ఈశ్వర్, రైతుసంఘం నాయకులు మల్లికార్జున, అరవింద్, ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, వంశీ, అంగన్వాడీ కార్యకర్తలు, మున్సిపల్, హమాలీ, శ్రీరామిరెడ్డి, సత్యసాయి కార్మికులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒ కార్యాలయం ముందు సిఐటియు ధర్నా



ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

రైలు నెంబర్ల మార్పు

రాయదుర్గం : వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ నుంచి పలు రైళ్ల సర్వీస్ నెంబర్లు మారనున్నట్లు నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ అసిస్టెంట్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ బిఎల్.శివకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి-కదిరిదేవరపల్లి (సర్వీస్ నెంబర్ (07589/07590) ఇకపై 57405/57406గా, గుంతకల్లు-చిక్కజాజూరు నడుమ ప్రయాణించే ట్రైన్ నెంబర్ (07585/07586) ఇకపై 57415/57416గా మారనుందన్నారు. ప్రయాణికులు ఈ మార్పును గమనించాలని కోరారు.

రైతులు డ్రోన్లను సద్వినియోగం చేసుకోవాలి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ చౌదరి

ప్రజాశక్తి-శింగనమల

రైతులు డ్రోన్లను ఉపయోగించుకుని తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు గడించాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ చౌదరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెరవలి గ్రామంలో వియోమిక్స్ డ్రోన్స్ కంపెనీ ప్రతినిధులు డ్రోన్స్ ద్వారా పొలాల్లో స్ప్రేయింగ్ చేయడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో క్రిమి సంహారక మందుల పిచికారీ కోసం డ్రోన్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డ్రోన్లను ఉపయోగించడం ద్వారా సమయం తో పాటు ఖర్చులు, పురుగు మందులు తక్కువ అవుతాయన్నారు. తద్వారా రైతుకు అధిక దిగుబడులు సాధించి లాభాలు గడిస్తారన్నారు. ఇకపోతే వియోమిక్స్ డ్రోన్స్ కంపెనీ ప్రతినిధులు దాదాపు 100మంది యువకులకు 15 రోజుల పాటు డ్రోన్ల ఆపరేషన్ పై శిక్షణ ఇచ్చేందుకు ముందుకు రావడం సతోషకరమన్నారు. గ్రామ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిదానంద నాయుడు, మారుతీనాయుడు, పుచ్చకాయల రాము, సర్పంచ్ రాజు, నాయకులు పోకూరి శ్రీనివాసులు, సాదిక్ వలి, నాగరాజు, డ్రోన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



డ్రోన్‌పై అవగాహన కల్పిస్తున్న కంపెనీ ప్రతినిధులు

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

అనంతపురం : అర్బన్ పరిధిలోని ఎ.నారాయణపురం గ్రామంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బుధవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు రూ.60లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, నిర్మాణాలకు భూమిపూజ చేస్తారన్నారు. ఈమేరకు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు.

గుత్తికోట ప్రాంతంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని కోట ప్రాంతంలోని నాగులబావి వీధిలో మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్‌మియా ఆధ్వర్యంలో మంగళవారం శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా నాగులబావి సమీపంలోని నివాసాల వద్ద కంపచెట్లు, పిచ్చి మొక్కలను తొలగించారు. అక్కడి నుంచి చెత్తాచెదారాన్ని వాహనాల్లో తరలించారు. నాగుల బావిలో కూడా చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ హేమచంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా, శానిటేషన్ కార్యదర్శులు రాజేంద్ర, దుర్గాప్రసాద్, వైసిపి పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్ పీరా, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఎంకె.చౌదరి, నాయకులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



కోటను పరిశీలిస్తున్న కమిషనర్ జబ్బార్‌మియా

స్వర్ణోత్సవ మహాసభను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

యుటిఎఫ్ సంఘం ఏర్పడి 50ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న స్వర్ణోత్సవ మహాసభను విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.గోవిందరాజులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని దేవగిరి క్రాస్ ప్రాంగణంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ మండల స్వర్ణోత్సవ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50ఏళ్లలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు చేశామని గుర్తు చేశారు. జీవో 117ను రద్దు చేసి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని, ఉన్నత పాఠశాలలో సమాంతరం మీడియంతోపాటు తెలుగు మీడియంను కొనసాగించాలని, పాఠశాలల పని వేళల మార్పు తక్షణమే విరమించుకోవాలని కోరారు. వీటితోపాటు అనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షులు ఎం.నాగభూషణం, అధ్యక్షులు సి.మల్లిఖార్జున, ప్రధాన కార్యదర్శి ఎం.ఆంజనేయులు, సహాధ్యక్షులు బసప్ప, సహాధ్యక్షురాలు సి.వాణిశ్రీ, కోశాధికారి ఎం.అశోక్, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మండల నాయకులు కె.నాగరాజు, రామలింగదేవి, సునీత, బ్రహ్మేశ్వరి, రాజేశ్వరి, పద్మజ, త్రినాథరావు, దాని మహేష్‌కుమార్, మధుసూదన్, మల్లికార్జున, రవివర్మ, మహేశ్వర, ఎం.మధు, నగేష్, సి.ఉమేష్, కె.రామిరెడ్డి, ఎ.రామునాయుడు, గోపాల్‌నాయక్, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



మహాసభలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు

పెద్దాసుపత్రిలో క్యాన్సర్ నివారణ విభాగం ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ నివారణ విభాగం గదిని ప్రభుత్వ మెడకల్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.మాణిక్యరావు, సూపరింటెండెంట్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వైద్యశాస్త్ర విభాగం ప్రధాన విభాగాధిపతి డాక్టర్ తెలుగు మధు, రేడియోథెరపి ప్రధాన విభాగాధిపతి సురేష్ , ఆర్ఎంఒ డాక్టర్ హేమలత, ఎస్‌పిఎం వైద్యులు వాల్మీకి శ్రీనివాస్, డాక్టర్ నిహారిక, డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ సుష్మ, డాక్టర్ గీతాంజలి, డాక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్ బాధితులకు పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి-నార్పల

జాతీయ ఫ్లోరోసిస్ నివారణ కార్యక్రమంలో భాగంగా బి.పప్పూరు, కురగానిపల్లి, నిలువురాయి గ్రామాల్లో ఫ్లోరోసిస్ బాధితులకు మంగళవారం పునరావాస పరికరాలు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా బి.పప్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ మహేంద్ర ఆధ్వర్యంలో చేతికర్రలు, వాకర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ మల్లికార్జున, పర్యవేక్షకులు అనసూయమ్మ, శ్రీరాములు, ఆరోగ్య కార్యకర్త విజయ్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పి సరస్వతి, ఆశా కార్యకర్తలు రామాంజనమ్మ, యశోద, ఎఎన్ఎం టి.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పశువుల షెడ్ల నిర్మాణం పనుల పరిశీలన

ప్రజాశక్తి-శింగనమల

మండల పరిధిలోని సలకంచెరువు, రాచేపల్లి, నాయనవారిపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పశువుల షెడ్ల నిర్మాణ పనులను ఎంపిడిఒ నిర్మలాకుమారి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ నిర్ధిష్ట గడువు లోపు పనులు పూర్తి చేయాలని కోరారు. అంతేగాకుండా నాణ్యతగా పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవ్యవస్థపై చిత్తశుద్ధితో మెలగాలి

ప్రజాశక్తి-గుత్తి

విధి నిర్వహణలో భాగంగా అందరూ న్యాయవ్యవస్థ పట్ల చిత్తశుద్ధితో మెలగాలని మండల న్యాయ సేవాసమితి అధ్యక్షులు, జిల్లా 6వ అదనపు న్యాయమూర్తి ఎం.శ్రీహరి అన్నారు. మంగళవారం స్థానిక న్యాయస్థానాల ప్రాంగణంలో మంగళవారం లాడే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయరాదన్నారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం.కాశీ విశ్వనాథ ఆచారి, కోర్టుల సూపరింటెంట్‌లు నరసింహారెడ్డి, మునెమ్మ, నీలావతి, ఎజిపి పివి. తిమ్మారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంకె.రామశర్మ, ఉపాధ్యక్షులు పీడీ.రత్నం, సీనియర్ న్యాయవాదులు కె.మనోహర్ బాబు, వీసీ.గంగాధర్‌కుమార్, మహమ్మద్ రసూల్, ఎంసి. ఇస్మాయిల్, కోర్టు టైపిస్ట్ ఎస్.సాదిక్‌వలి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న జడ్జి

ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

ప్రజాశక్తి-పుట్లూరు

మండలం లోని సుబ్బరాయుడు సాగర్‌తో పాటు పుట్లూరు, కోమటికుంట్ల, గరుగు చింతలపల్లి చెరువులకు నీటి తరలింపుపై ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అనంతపురంలోని స్వగృహం లో ఇరిగేషన్ అధికారులతో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హెచ్చెల్సీ అధికారులు కార్యక్షేత్రంలో ఉండటం లేదన్న ఆరోపణలపై ఆరాతీశారు. అలాగే సుబ్బరాయ సాగర్ డ్యాంలో నీటిస్థాయి తక్కువ ఉన్నందున దృష్టి సారించాలని కోరారు. కొందరు అధికారులు రైతులకు అందుబాటులో ఉండటం లేదనే ఆరోపణలు వినిస్తున్నాయని, అలాకాకుండా రైతులకు అండగా నిలవాలని సూచించారు. ఇకపోతే బుక్కరాయసముద్రం మండలంలోని నారాయణప్ప కుంటకు నీటిని విడుదల చేయాలని ఆదేశించారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

కంటిచూపు లేకుంటే జీవితం అంధకారమే

లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి

ప్రజాశక్తి-పామిడి

మానవ జీవితంలో కంటిచూపు లేకుంటే జీవితం అంధకారమే అని లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రభుత్వ ఆయూష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వాసవీ కళ్యాణ మండపంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా తిరుపతినాయుడుతోపాటు శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు కంటి వైద్య నిపుణులు డాక్టర్ సోహేల్ కంటి వైద్యంలో రకాలు, కంటి వైద్య నివారణ చర్యలు, ముందు జాగ్రత్త చర్యలను వివరించారు. అనంతరం 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వీరిలో 62 మందిని శస్త్ర చికిత్సకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో పామిడి లయన్స్ క్లబ్ అధ్యక్షులు రఘువీర్, ఉపాధ్యక్షులు పత్రా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జయరామ్‌రావు, కోశాధికారి షేక్షావలి, మెంబర్‌షిప్ ఛైర్‌పర్సన్ డాక్టర్ శాంతిప్రియ, జిల్లా ఛైర్మన్ డాక్టర్ మురళీకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ రోషన్ జమీర్, లయన్స్ క్లబ్ డైరెక్టర్లు కిరణ్, సుహేన్, డాక్టర్ గంగాశేఖర్, ప్రసాద్, ముండే షేక్షావలి, సురేష్, శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజింగ్ మేనేజర్ శివప్రకాష్, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది, లక్ష్మీ ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

గొర్రెల షెడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-డి.హీరేహాల్

మండల పరిధిలోని హులికళ్లు, మురడి, గుడిసెలపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గొర్రెల షెడ్లను డ్వామా పీడీ సలీంబాషా మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ దాస్‌నాయక్, ఎపిఒ ఓపన్న, రామకృష్ణ, ఇసి రవి, ఎంపిటిసి గంగాధర్, సర్పంచి గంగన్న, టిడిపి మండల కన్వీనర్ హనుమంతురెడ్డి, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



షెడ్‌ను ప్రారంభిస్తున్న పీడీ సలీంబాషా

నేరాలు ఘోరాలు

వ్యక్తి అనుమానాస్పద మృతి

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని చదం రైల్వే గేట్ సమీపంలో రైతు గొల్ల ముత్తప్ప పొలంలో గుర్తు తెలియని వక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు రాయదుర్గం అర్బన్ సిఐ జయానాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. మృతుడు శరీరంపై తెలుపు, నలుపు రంగుల కలయిక, నిలువు గీతలు కలిగిన ఆఫ్ షర్టు, నీలం రంగు నిలువు గీతల కాటన్ నిక్కరు ధరించిన్నట్లు తెలిపారు. మరణించిన వ్యక్తి వయసు సుమారు 55-60 మధ్య ఉంటుందన్నారు. మతుడు ఆచూకీ తెలిసిన సెల్..94409 01869కు సమాచారం ఇవ్వాలన్నారు.



మృతి చెందిన వ్యక్తి

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

పుట్లూరు : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. తాడిపత్రికి చెందిన హరినాథ్‌రెడ్డి తాడిపత్రి నుంచి చింతకుంట మీదుగా పుట్లూరుకు ఇసుక తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



అనంతపురంలో అంబేద్కర్‌కు పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, నాయకులు



కార్పొరేషన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న అధికారులు, నాయకులు



జెడ్పీలో ప్రతిజ్ఞ చేస్తున్న చైర్‌పర్సన్‌న బోయ గిరిజమ్మ, అధికారులు

రాజ్యాంగంతో ప్రజలందరికీ స్వేచ్ఛా,స్వాతంత్ర్యాలు

రాజ్యాంగ దినోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

భారత రాజ్యాంగం అమలవుతున్నప్పటి నుంచి ప్రజలందరికీ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించాయని ఎమ్మెల్యే ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నగరంలోని జెడ్పీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకి ఓ దిక్సూచి అన్నారు. ఎన్నో దేశాల్లో స్వాతంత్ర్యంఉన్నప్పటికీ మన దేశంలో ఉన్నంత స్వేచ్ఛ మరెక్కడా లేవన్నారు. దేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాధిస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమేనన్నారు. భిన్నత్వంలో ఏకత్వం ఉన్న భారతదేశాన్ని ఐక్యంగా నిలిపింది మన రాజ్యాంగమేనన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు సాకే వెంకటేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, రాయల్‌మురళి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, పద్మశాలి ఫెడరేషన్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహ, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కృష్ణకుమార్, టిడిపి నాయకులు గంగారాం, ఈడిగ నాగభూషణం, నారాయణస్వామి యాదవ్, నాని, వన్నూరప్ప, హరి, మణికంఠ బాబు, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎద్దుల రాజేష్, తాటి మధు, కృష్ణం రఘు, సిరిసాల రాంబాబు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కార్పొరేషన్ : ప్రపంచానికే ఆదర్శంగా భారత రాజ్యాంగం నిలుస్తోందని మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని నగర పాలక సంస్థ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయ్ భాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు, కార్పొరేటర్లు సైఫుల్లా, కమల్‌భూషణ్, రహంతుల్లా, అనిల్‌కుమార్‌రెడ్డి, అబూసాలేహ్, చంద్రమోహన్‌రెడ్డి, లాలూ, శ్రీనివాసులు, సంపంగి రామాంజినేయులు, డిప్యూటీ కమీషనర్ వెంకటేశ్వరులు, అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, ఇఇ రాధాకృష్ణ, డిఇలు నరసింహులు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం రూరల్ : నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా ప్రజా పరిషత్ ఇన్‌ఛార్జి ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అనంతపురం : జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఇబి.దేవి, కార్యాలయ పరిపాలన అధికారి గిరిజా మనోహర్‌రావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవిశంకర్, ఇన్‌ఛార్జి డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఇఒ గంగాధర్, కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాసులు, విజయభాస్కర్‌రెడ్డి, హెచ్ఇఒ సత్యనారాయణ, పిఎంఒ నాగన్న, సీనియర్ అసిస్టెంట్ పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



అనంతపురం రూరల్ ఎంపిడిఒ కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న అధికారులు

అనంతపురం : 'రాజ్యాంగాన్ని గౌరవిద్దాం.. వాటి ఫలాలను అందరికీ అందిద్దాం' అని అహుడా ఛైర్మన్ టిసి.వరుణ్ పిలుపునిచ్చారు. మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురంలోని అహుడా కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అహుడా కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో అహుడా కార్యాలయ అధికార సిబ్బంది పనిచేయాలన్నారు. అనంతరం అహుడాలో ఉన్న సమస్యలు, లోటుపాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అహుడా సెక్రటరీ గౌరీశంకర్‌రావు, ఇఇ దుష్యంత్, ప్లానింగ్ ఆఫీసర్ ఇసాక్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అనంతపురం రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతపురం ఎంపిడిఒ దివాకర్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అనంతపురం రూరల్ ఎంపిపి జి.వరలక్ష్మి, ఎల్‌పిఒ లలితాబాయి, జడ్పిటిసి చంద్రకుమార్, మండల పరిషత్ కార్యాలయం, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం న్యాయశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వర్శిటీలోని పూలే భవన్‌లో అబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో రెక్టార్ జి.వెంకటనాయుడు, రిజిస్ట్రార్ ఇ.రమేష్‌బాబు, ప్రిన్సిపల్ ఎ.కృష్ణకుమారి, విశ్రాంత ప్రిన్సిపల్ ఎ.చంద్రశేఖర్, పరీక్షల విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ జివి.రమణ, సంచాలకులు సి.లోకేష్, సుదర్శన్, డాక్టర్ హుస్సేన్ సాహెబ్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని స్థానిక ఎస్‌వి, ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్‌ఛైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులఅర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసులు, ఎఒ శ్రీనాథ్, ఎన్ఎస్ఎస్ పిఒలు జి.ఆనంద్‌బాబు, ఎస్.పురుషోత్తం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుత్తి : భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మంగళవారం గుత్తిలో ఘనంగా జరిగాయి.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జి. విశాలాక్షి, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ డి.ఓబులేష్, తొండపాడులోని ఉన్నత పాఠశాలలో ఇంచార్జి హెచ్ఎం శ్రీధర్ గౌడ్, పెన్షనర్ల భవనంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు కె.అబూబకర్, అదనపు కార్యదర్శి జేన్నే కుల్లాయి బాబు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. పట్టణంలోని పత్తికొండ రోడ్డు కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ బి.జబ్బర్ మియా, శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా, వైసీపీ పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్ పీరా, నాయకులు, బీఎస్పీ నాయకులు గద్దల నాగభూషణం, విజయ్, బండల రామాంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.గుంతకల్లు రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి టిడిపి పట్టణ అధ్యక్షుడు ఎంకె.చౌదరి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే లచ్చానుపల్లి రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంజన్న ప్రసాద్ ఆధ్వర్యంలో పూలమాలేసి నివాళులర్పించారు.

పెద్దవడుగూరు : మండల కేంద్రమైన పెద్దవడుగూరు తాసిల్దార్ కార్యాలయంలో కార్యాలయంలో మంగళవారం 75 రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ ఉషారాణి మాట్లాడుతూ రాజ్యాంగం అంటే కేవలం రాత ప్రతిక కాదు అని ఒక జాతి జీవన విధానం అని నిరంతర చైతన్య స్ఫూర్తి అనే నినాదముని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగుదాం అని అన్నారు. భారత రాజ్యాంగం రూపకర్త అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ లు కంబక్క , జయమ్మ, ఆర్ఐ లహరిక, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌వి కళాశాలలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న సిబ్బంది



బుక్కరాయసముద్రంలో మాట్లాడుతున్న ఎంపిపి దాసరి సునీత



గుత్తిలో అంబేద్కర్‌కు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఆంజనేయులు హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. అలాగే మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదన్నారు. మత్తు పానీయాలకు దూరంగా ఉండి తమ కుటుంబ పోషణకు దోహదపడాలన్నారు. అలాగే డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు వాహనాలకు సంబంధించిన రికార్డులను వాహనాల్లోనే ఉంచుకోవాలన్నారు.



ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న ఎస్ఐ ఆంజనేయులు

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

పామిడి : పక్షవాతంతో బాధపడుతున్న మండల కేంద్రంలోని 20వ వార్డులో నివసిస్తున్న కేశవకు ప్రభుత్వం నుంచి మంజూరైన సిఎం రిలీఫ్ చెక్కును మంగళవారం గుంతకల్లులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. దీంతో ఎమ్మెల్యే గుమ్మనూర్ జయరామ్‌తోపాటు మండల ఇన్‌ఛార్జి ఈశ్వర్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, మండల ఇన్‌ఛార్జి ఈశ్వర్, టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు బొమ్మ మోహన్‌కృష్ణ, వార్డు ఇన్‌ఛార్జి బంకు రాజు, తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలి

అనంతపురం : జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిల్లో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలని కుష్టు వ్యాధి విభాగం జిల్లా అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ సూచించారు. మంగళవారం నగరంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లాలోని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్లకు నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనుపమ జేమ్స్ మాట్లాడుతూ ప్రతి ఒక్కకేసును తొలిదశలోనే గుర్తిస్తే అంగవైకల్యం నుంచి రక్షించవచ్చన్నారు. అలాగే కుష్టువ్యాధిపై ప్రజలకు ఉన్న అనుమానాలు, అపోహలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సిబ్బంది గంగాధర్‌రెడ్డి, పారామెడికల్ అధికారి నాగన్న, హెచ్ఇఒ సత్యనారాయణ, పారామెడికల్ అధికారులు పాల్గొన్నారు.

25లోపు రీసర్వే సమస్యలకు పరిష్కారం

శింగనమల : మండల వ్యాప్తంగా వచ్చేనెల 25వతేదీలోపు రీసర్వే చేసిన గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మండల సర్వేయర్ స్టీఫెన్ వరకుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆయా గ్రామాల సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆకులేడు, నిదనవాడ, సలకంచెరువు, రాచేపల్లి గ్రామాల్లో ఎక్కువగా అర్జీలు వచ్చాయన్నారు. త్వరలోనే ఆయా సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎడి రూప్లానాయక్, డిఐఒఎస్ అంజనప్ప, టిఎఫ్‌డిఐఒ ఎస్.వేణుగోపాల్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

30న పింఛన్ల పంపిణీ

పుట్లూరు : ఈనెల 30వతేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపిడిఒ అలివేలమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతినెలా 1వతేదీన పింఛన్లు పంపిణీ చేస్తుండగా ఈనెల 1వతేదీ ఆదివారం రావడంతో 30వ తేదీనే పింఛన్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

పామిడి : ఈనెల 30వతేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేయనున్నట్లు ఎంపిడిఒ తేజోష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్‌దారులు ఎవరూ సచివాలయం వద్దకు వెళ్లకూడదని, అధికారులే ఇళ్ల వద్దకు వచ్చి పింఛన్లు అందజేస్తారన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం రూరల్ మండల పరిధిలోని చియ్యేడు, పూలకుంట గ్రామాల్లో అధికారులు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయశాఖ అధికారిణి జె.శశికళ కంది పంటకు ఆశించే తెగుళ్లు, పురుగులు, వాటిని నివారణపై సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి.మురళీకృష్ణ, రైతు సేవాకేంద్రం సహాయకులు కవిత, శ్రావణి, టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

గుత్తి : పకృతి వైపరీత్యాలతో సరైన దిగుబడి రాక నష్టపోయిన రైతులకు పీఎం ఫసల్ బీమా, వాతావరణ ఆధారిత బీమా వర్తిస్తుందని మండల వ్యవసాయ అధికారి ముస్తాక్‌అహ్మద్ తెలిపారు. మంగళవారం మండలంలోని తొండపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు బీమా పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి, టమేటా, వేరుశనగ, మొక్కజొన్న, జొన్న, వరి, పప్పు సెనగ పంటలను సాగు చేసి వాతావరణ వైపరీత్యాల వల్ల దిగబడి రాక నష్టం వస్తే బీమా పథకాల ద్వారా రైతులు లబ్ధి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో భీమా కంపెనీ ప్రతినిధి సురేంద్ర, వీఏఏ స్వాతి తదితరులు పాల్గొన్నారు.



అనంతపురం రూరల్‌లో సాగుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆత్మకూరు : మండల పరిధిలోని బి.యాలేరు, సనప గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం డివిజన్ ఎడిఎ రవి హాజరై కంది పంటకు ఆశించే పురుగు, తెగుళ్లపై రైతులకు సలహాలు, సూచనలు అందజేశారు. తర్వాత రైతులకు వ్యవసాయ శాఖ అందించే పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి సాయిలక్ష్మి, ఎఇఒ సుజిత, హార్టికల్చర్ హెచ్ఇఒ శ్రీనివాసులు, ఆర్ఎస్‌కె సిబ్బంది ఆశు, రూపేష్, హేమ, రైతులు పాల్గొన్నారు.

ఉరవకొండ : విడపనకల్లు మండల పరిధిలోని జనార్ధనపల్లి, పొలికి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులు సాగు చేసిన కంది పంటను పరిశీలించి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కందిపంట పూత, పిందె దశలో ఉందన్నారు. ఈ దశలో మారుక మచ్చపురుగు ఎక్కువగా ఆశించే అవకాశం ఉందన్నారు. కావున నువాల్యూరాన్‌తోపాటు ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా కోరాజన్ కాంబినేషన్ కలుపుకుని పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి జనార్ధన్, ఎఇఒ రాఘవేంద్ర, ఆర్ఎస్‌కె సిబ్బంది కుళ్లాయినాయక్, వెటర్నరీ అసిస్టెంట్ మహేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



ఉరవకొండలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

పెద్దాసుపత్రి వద్ద అన్నదానం

ప్రజాశక్తి-అనంతపురం

నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు 'పుట్టినిల్లు' ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు మంగళవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి మాట్లాడుతూ ట్రస్టు సభ్యులు, తమ అమ్మ రాణీప్రమీల, నాన్న మల్లికార్జున పెళ్లిరోజు సందర్భంగా తమ తమ్ముడు శివరాజప్రసాద్, కుటుంబ సభ్యుల సహకారంతో అన్నప్రసాదానానికి సహకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు శశికళ, గంగోత్రి, సుబ్రమణ్యం, ఓబుళపతి, దేవప్రసాద్, రవికుమార్, మణిదీప్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న నిత్యసురభి ట్రస్టు సభ్యులు

బీమా పరిహారం చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-రాయదుర్గం

భారతీయ జీవిత బీమా సంస్థ పాలసీ చేయించిన వ్యక్తి కుటుంబ సభ్యులకు రూ.35.20లక్షల పరిహారం చెక్కును రాయదుర్గం ఎల్ఐసి బ్రాంచి మేనేజర్ లక్ష్మానాయక్ మంగళవారం అందజేశారు. కణేకల్ మండలంలోని ఎర్రగుంట గ్రామానికి చెందిన జి.కిషోర్‌కుమార్ ఎల్ఐసి పాలసీ చేయించాడు. అయితే ఈ మధ్యకాలంలో అతడు మృతిచెందాడు. దీంతో ఎల్ఐసి సంస్థ నుంచి మంజూరైన చెక్కును కిషోర్‌కుమార్ భార్య అరుణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం బ్రాంచి లియాఫీ ప్రెసిడెంట్ బ్రహ్మానందరెడ్డి, ఎల్ఐసి ఏజెంట్లు రాజీవ్‌కుమార్‌రెడ్డి, శరభయ్య, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎస్ఐసి అధికారులు

సేవలకు గుర్తింపుగా సన్మానం

ప్రజాశక్తి-రాయదుర్గం

వినియోగదారులకు చేసిన సేవలకు గుర్తింపుగా డి.హీరేహాల్ మండలంలోని పులకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్రం ఉపాధ్యాయులుగా పని చేస్తున్న శ్రీనివాసులును మంగళవారం విజయవాడలో రాష్ట్ర వినియోగదారుల సమాఖ్య సమావేశం లో ఘనంగా సత్కరించారు. శ్రీనివాసులు రెండు దశాబ్ధాలకుపైగా వినియోగదారుల ఉద్యమంలో పని చేస్తూ వస్తున్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ప్రభాకర్‌రావు, కృష్ణా జిల్లా విపత్తులు, అగ్నిమాపక అధికారి ఎం.విజయ్, సురేష్‌కుమార్, బొబ్బిలి బంగారయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

బదిలీ నర్సుకు సన్మానం

బొమ్మనహాల్ : బదిలీపై వెళ్తున్న మండల కేంద్రంలో పని చేస్తున్న నర్సు జయనాబీని మంగళవారం ఘనంగా సత్కరించారు. జయనాబీ మండలంలో దాదాపు 28ఏళ్లుగా పని చేస్తూ ఉద్యోగోన్నతిపై సూపర్‌వైజర్‌గా యల్లనూరు మండలానికి బదిలీ అయింది. ఈనేపథ్యంలో ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లేశ్వరి, ఫార్మాసిస్టు ఓబుళనాయుడు, సూపర్‌వైజర్లు యుగంధర్, రుక్మిణి, వర్కర్లు నాగేంద్ర, గోవర్ధన, నర్సులు, ఆశావర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



నర్సును సన్మానిస్తున్న వైద్యసిబ్బంది

మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-డి.హీరేహాల్

ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలో మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ ధనుంజయగౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించాలన్నారు. బహిరంగ మలవిసర్జన వల్ల అనేక అనార్థాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ సుధాకర్‌నాయక్, కార్యదర్శి వెంకటరమణ, సర్పంచి లక్ష్మీదేవి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ముగ్గుల పోటీలు

అనంతపురం : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో మంగళవారం జిల్లాలోని హైరిస్కు గ్రూపు వారికి, హెచ్ఐవి బాధితులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఇబి.దేవి, జిల్లా ఎయిడ్స్, టిబి అధికారి అనుపమ జేమ్స్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలను ప్రకటించారు. విజేతలకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 1న బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఇఒ గంగాధర్, ఎన్‌పిం వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న అధికారులు

పాఠశాలకు స్కానర్, ప్రింటర్ వితరణ

ప్రజాశక్తి-బెలుగుప్ప

మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలకు ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ సుబ్బారావు సుమారు రూ.25 వేల విలువజేసే ప్రింటర్, స్కానర్‌ను మంగళవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.మల్లారెడ్డి, ఎస్ఒ నాగరత్నబాయి, ఎటిఎం సురేంద్రబాబు, సిఒ చిన్నరాయుడు, ఉపాధ్యాయులు కవిత, ధనలక్ష్మి, జి.ఫరీదా, తదితరులు పాల్గొన్నారు



ప్రింటర్‌ను అందజేస్తున్న సుబ్బారావు

పంటల బీమా ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించాలి

డి.హీరేహాల్ : పంటల బీమా ప్రీమియం మొత్తాన్ని గత ప్రభుత్వం మాదిరే రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని ఎపి రైతుసంఘం మండల నాయకులు మల్లికార్జున మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రబీ పంటల బీమా ప్రీమియం రైతులే చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించడం వల్ల సన్న, చిన్నకారు, పేద, కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఉచిత పంటల బీమా పథకం అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వమే ప్రీమియం చెల్లించిందని గుర్తు చేశారు. అదే తరహాలోనే కూటమి ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు.

అనుంపల్లి చెరువు ఛైర్మన్‌గా లక్ష్మన్న

ప్రజాశక్తి-పామిడి

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, మండల ఇన్‌ఛార్జి ఈశ్వర్ ఆదేశాలతో అనుంపల్లి చెరువు సర్పంచుగా నడిపి లక్ష్మన్న, ఉపసర్పంచుగా కంచం సుంకయ్యను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అనంతరం గుంతకల్లులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని ఎమ్మెల్యేతోపాటు ఈశ్వర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న అనుంపల్లి టిడిపి నాయకులు